# మంచీ చెడ్డా

– బి.వి. శేషమాంబ

**''నారాయణ...నారాయణ'' అంటూ యుగ యుగాలుగా తనక లవాటైన పాట పాడుకుంటూ వైకుంఠంలోకి ప్రవేశించాడు నారదుడు.**

**''ఏమి నారదా! ఈ మధ్య బొత్తిగా కనిపించడం మానేశావ్. ఏ లోకంలో వున్నావు?'' చిరునవ్వులు చిందిస్తూ అడిగాడు విష్ణుమూర్తి.**

**''భూలోకం నుంచి వస్తున్నాను స్వామీ'' అన్నాడు నారదుడు నమస్కరిస్తూ.**

**''అక్కడ ఏమైనా విశేషాలున్నాయా?'' ఆసక్తిగా అడిగింది లక్ష్మీదేవి.**

''విశేషాలకేం తల్లీ చాలా వున్నాయి. కానీ నేనీ రోజు స్వామిని ఓ ప్రశ్న అడగాలని వచ్చాను'' అన్నాడు నారదుడు వీణ సరి చేసుకుంటూ.

''సందేహిస్తావేం అడుగు'' అన్నాడు సర్వాంతర్యామి చిరునవ్వుతో.

''ప్రస్తుతం భూలోకంలో అతి మంచివాడు లేదా అన్ని విధాలా ఉత్తముడు ఎవరో మీరు చెప్పాలి. ఎవరో తెల్సుకోలేక నేను మిమ్మల్ని అడుగుతున్నాను'' అన్నాడు నారదుడు.

''ఓస్! అదేమంత కష్టం'' అంటూ కళ్ళు మూసుకుంది లక్ష్మీదేవి. కానీ తెలియలేదు.

విష్ణుమూర్తి లక్ష్మీదేవి వైపే ఓరగా చూస్తున్నాడు. లక్ష్మీదేవి ముఖం కళ తప్పింది.

''ఇంకోసారి ప్రయత్నించు దేవీ'' ప్రోత్సహించాడు విష్ణుమూర్తి.

''అక్కర్లేదు స్వామీ. అసలలాంటి వ్యక్తి భూమి మీదే లేడు. అంతేనా?'' అంది చిరునవ్వుతో.

''కలియుగంలో అన్నివిధాలా యోగ్యుడు, ఉత్తముడు, మంచివాడు ఎప్పుడూ ఉండడు'' అన్నాడు విష్ణుమూర్తి గంభీరంగా.

''కానీ నాకు మంచివాళ్ళు కొంతమంది కనిపించారే?'' అన్నాడు నారదుడు సందేహంగా.

''అంటే వాళ్లెవరూ పూర్తి మంచివాళ్ళు కారన్న మాట. అందుకే లక్ష్మీదేవి దృష్టికి అందలేదు. అంతే కదూ దేవీ'' అన్నాడు విష్ణుమూర్తి.

''అంతే స్వామీ'' అంది లక్ష్మీదేవి.

''నేను నమ్మలేకపోతున్నాను స్వామీ'' అన్నాడు నారదుడు.

''సరే అయితే నువ్వు ఉత్తములని నమ్మిన వాళ్ళని చూపించు. వాళ్లలో చెడు ఏమిటో నేను చెప్తాను'' అంది లక్ష్మీదేవి.

నారదుడు తన దృష్టిలో ఉత్తమురాలి గురించి చెప్పడం ప్రారంభించాడు.

''ఆవిడ పేరు మణి. ఆవిడ ఒక సోషల్ వర్కర్. ఆమె గురించి తెలిసిన వాళ్ళు ఎవరైనా సరే 'ఆవిడ దేవత' అంటారు. ఆవిడ చేయని మంచి పనులు లేవు. ఎవరికి, ఏ సమయంలో ఎలాంటి అవసరం వచ్చినా ఆదుకుంటుంది. ఏ సహాయం కోరినా ముందు వెనుకలు ఆలోచించకుండా అందిస్తుంది. ఆవిడ ఆపద్బాంధవి. ఆమెలో ఏం లోపం వుంది? ఆమెని మంచి మనిషి అనడానికి ఎందుకు వీల్లేదు?'' అడిగాడు నారదుడు.

''అదిగో చూడు నీ ప్రశ్నకు సమాధానం'' అంటూ చూపించింది లక్ష్మీదేవి. ఆ వైపు ఆసక్తిగా చూసాడు నారదుడు.

• • •

మణి, ఇంకో ఆడా మగా మాట్లాడుకుంటున్నారు ఆ గదిలో.

''మావాడు మీ అమ్మాయిని ప్రేమించడం [illegible] సరిపోదండీ. పెళ్లంటే ఏమేం [illegible] ఉంటాయో తెలీనివాళ్ళు కారు మీరు?'' అంది మణి.

''మేడమ్! మా సంగతి మీకు తెలీనిది కాదు. [illegible] అడుగుజాడల్లో నడుస్తూ సమాజ సేవే ధ్యేయంగా బ్రతుకుతున్న వాళ్ళం. సమాజ శ్రేయస్సు కోసం జీవితాన్ని అంకితం చేసినవాళ్ళం. మాకున్నదంతా సాంఘిక సహాయ కార్యక్రమాలకే ఖర్చు చేస్తున్నామని మీకూ తెలుసు'' అంది ఎదుట కూర్చున్న స్త్రీ.

''అట్లా ముందు వెనుకలు చూడకుండా ఖర్చు పెట్టమని నేను చెప్పానా?'' ఎదురుప్రశ్న వేసింది మణి.

''మీరు చెప్పారని కాదు, మీ స్ఫూర్తితో మేమే అనాధలకి అన్నదానాలు, పునరావాస కార్యక్రమాలకి వేలకి వేలు ఖర్చు పెడుతున్నాం'' ఇంకా ఏదో అనబోతున్న అతన్ని చేయి చూపిస్తూ ఆపేసింది మణి.

''ఈ సుత్తి నేను రోజూ సభల్లో కొట్టేదే. ఇంక నాకేం చెప్పకండి. కనీసం ఐదు లక్షలు ఇవ్వగలిగితే మాట్లాడండి. అదీ మా వాడు మీ అమ్మాయిని ప్రేమించినందుకు. లేకపోతే పదిలక్షలివ్వడానికి చాలామంది క్యూలో వున్నారు'' ఖచ్చితంగా చెప్పేసింది మణి.

''అంత ఇచ్చుకోలేమని మీకు తెలుసు. చాలా సార్లు ఎక్కువగా ఖర్చు పెట్టవద్దంటూ మీరు మమ్మల్ని హెచ్చరించేవారు'' గుర్తుచేసిందామె.

''అది అప్పటి మాట. ఆ సందర్భం వేరు. ఇది నా కొడుకు పెళ్లి విషయం. మీరు పెళ్లి సంబంధం మాట్లాడుకోవడానికి వచ్చారు'' అంది మణి.

''ఇంకొక్కసారి ఆలోచించండి'' వేడుకున్నారు వాళ్లిద్దరూ.

''ఇంకోమాట లేదు. ఇదే ఆఖరు'' అని ''ఇంకో విషయం. నేను కట్నం అడిగిన సంగతి మీరెక్కడా అనడానికి వీల్లేదు. నా ఇమేజ్ దెబ్బ తింటుంది'' హెచ్చరించింది మణి.

అంతా చూస్తున్న నారదుడు ఆశ్చర్యంతో నోరు తెరిచాడు. లక్ష్మీదేవి చిరునవ్వు నవ్వింది. మాణిక్యం అనుకున్న మణి అసలు రంగు ఇదా? అనుకున్నాడు నారదుడు.

• • •

''ఇతని పేరు కోటేశ్వరరావు. కంట్రాక్టర్‌గా కోట్లకి పడగలెత్తాడు. దానధర్మాల విషయంలో చేతికి ఎముక లేదంటారు. ఎన్నో గుళ్ళు కట్టించాడు. ధర్మ కార్యాలకి లక్షలు విరాళంగా ఇచ్చాడు. దేవాలయాల హుండీలో వంద రూపాయల కట్టలే వేస్తాడు'' చెప్పాడు నారదుడు.

''అలాగా'' అన్నట్లు చూసి అటు చూడమన్నట్లు తల తిప్పింది లక్ష్మీదేవి.

• • •

కోటేశ్వరరావుతో పనుండి వచ్చాడు ఓ గుడి పూజారి. అప్పుడే ఫోనులో మాట్లాడుతున్నాడు కోటేశ్వరరావు.

''హలో... కోటేశ్వరరావునే. ఏంటీ మీ పని గురించేనా. అయిపోయింది. రేపో మాపో ఆర్డర్స్ వస్తాయి. రాగానే మూడులక్షలు పంపించండి. బేరాలు కుదరవండి. ఇలాంటి చీకటి పనులు రిస్కు కాబట్టే అంత ఖర్చు. మీకు తెలుసుగా నాకు మూడో ఎక్కం మాత్రమే వచ్చు. ఒక వంతు దేవుడుకి, రెండు వంతులు మాత్రమే నాకు. బేరాలేం లేవు. ఆదివారానికల్లా మూడులక్షలు పంపించండి'' ఫోనులో మాట్లాడ్డం పూర్తయ్యాక పూజారిని పిలిచాడు కోటేశ్వరరావు.

''అయ్యా మా పూరి నరసింహస్వామి వారి మహాత్మ్యం తమకి తెలిసే వుంటుంది.''

''ఆ...విన్నాను.''

''ఆ గుడి పాతకాలం నాటిది. పునరుద్ధరణకి విరాళాలు పోగు చేస్తున్నాం. తమ వాటాగా ఎంతో కొంత వేస్తే దైవకార్యం ఆటంకం లేకుండా సాగిపోతుంది.''

''సరే సోమవారంనాడు వచ్చి లక్ష రూపాయలు పట్టుకెళ్లండి'' అన్నాడు కోటేశ్వరరావు.

నారదుడు అది చూసి గుటకలు మింగాడు.

''ఇతని పేరు పరంధామయ్య. అంతా పరోపకారి పరంధామయ్యగా పిల్చుకునే ఈయన ఓ ప్రభుత్వ కార్యాలయంలో హెడ్‌క్లర్క్, లంచాలమయమైన ఆ ఆఫీసులో ఆయన మాత్రం మడి కట్టుకుని కూర్చుని ఎవరితోనూ గొడవ పడకుండా ఆఫీసులో గాడిదచాకిరి చేస్తూ ఇరుగుపొరుగుకి కూడా శక్తివంచన లేకుండా సహాయపడుతూ చాలా మంచివాడుగా పేరు పడ్డాడు.''

నారదుడు ముగిస్తుండగా లక్ష్మీదేవి ఇంకో దృశ్యం చూపించింది.

• • •

పరంధామయ్యగారి స్కూటర్ శబ్దం వినగానే పరుగున వచ్చి గేటు తీసింది భార్య సీతమ్మ. స్కూటర్ లోపల పెడుతూనే ''ఎన్నిసార్లు హారన్ కొట్టాలే. వచ్చేసరికి గేటు తీసి ఉంచలేవా? బాగా తిని కూర్చుంటే ఒళ్లు ఎలా కదులుతుంది?'' అంటూ తగ్గుస్వరంతో భార్యకి క్లాస్ తీసుకున్నాడు పరంధామయ్య. భయంగా ఓ ప్రక్కన ఒదిగి నిలబడింది సీతమ్మ.

''పిల్లలెక్కడ చచ్చారు? ఏమైనా చదివి చస్తున్నారా? నువ్వోక చదువురాని మొద్దువి. వాళ్ల సంగతి నీకేం తెలు





## డైనోసార్

''ఉదయాన్నే తన ఛాంబర్‌లోకి పిలిపించి బాస్ నిన్ను చీల్చి చెండాడినట్టుంది. ఏమయ్యిందేమిటి?'' అనుమానంగా అడిగాడు కామేశం, సుబ్బారావుని.

''ఆ...ఏం లేదురా బావా. నిన్న రాత్రి టీవీలో జురాసిక్ పార్క్ సినిమా చూస్తూ లీవ్ లెటర్ రాసాను. అందులో 'డియర్ సర్' అని రాయబోయి 'డైనోసార్' అని రాసాను అంతే'' కళ్ళు తుడుచుకుంటూ చెప్పాడు సుబ్బారావ్.

## పనిమనిషి

ఓ టీవీ ఛానెల్ ఇంటర్వ్యూ కోసం ప్రముఖ హీరోయిన్ లిప్సరస ఇంటికెళ్ళాడు సుబ్బారావు. అక్కడే హాల్లో వున్న ఒకామె చేతికి తన విజిటింగ్ కార్డునిచ్చి మేడమ్‌గార్ని కలవాలని చెప్పాడు. ఆమె లోపలికి వెళ్ళిన గంట తరువాత మిలమిలా మెరిసిపోతూ హీరోయిన్ లిప్సరస వచ్చి ''వాడ్డూయూ వాంట్'' అంది వయ్యారంగా.

''మేడమ్! మీ పనిమనిషి చేతికి నా కార్డునిచ్చాను'' అంటూ సుబ్బారావు ఏదో చెప్పబోతుండగా ఆమె అడ్డు తగిలి-

''మీరు కార్డునిచ్చింది ఇందాక నా చేతికే. కాకుంటే నేనప్పుడు మేకప్‌లో లేను. కాస్త సరిగ్గా చూసి మాట్లాడండి'' అంటూ గయ్‌మంది లిప్సరస.


-జి.వి.యస్.నాగేశ్వరరావు (చోడవరం)

## స్పీకర్

''నిన్న మహిళా మండలి మీటింగ్‌లో మీ ఆవిడ పార్లమెంటరీ చట్టాలకు సంబంధించిన అద్భుతమైన జ్ఞానాన్ని ప్రదర్శించిందని మా ఆవిడ చెప్పింది.''

''అందులో ఆశ్చర్యమేముందయ్యా! పదిహేనేళ్ళుగా ఆమె మా ఇంట్లో స్పీకర్‌గా వుంటేనూ...!

- స్వాతి




స్తుందిలే?'' అంటూ బాత్రూంలోకి వెళ్లాడు. పైకి ఎంతో సాత్వికంగా కనబడుతూ అందరికీ తలలో నాలుకలా మెలిగే పరంధామయ్య ఇంట్లో అగ్నిహోత్రావధాని. ఇంట్లో కుర్చీలోంచి, మంచంమీద నుంచి లేవకుండా సేవలు చేయించుకుంటాడు. పిల్లలకి తండ్రి అంటే హడల్. అతను ఆఫీసులో వున్నంత సేపు భార్యాపిల్లలకి రిలీఫ్. అతను ఇంటికి వచ్చాడంటే పడుకునేదాకా అందరికీ టెన్షన్.

నోటికొచ్చినట్టు భార్యాపిల్లల్ని బైటవాళ్ళకి వినబడకుండా తిట్టి, తిని నిద్రపోయాడు పరంధామయ్య.

''అదీ సంగతి'' అన్నట్లు చూసింది లక్ష్మీదేవి. అప్పటికే నాలిక కరచుకుంటున్నాడు నారదుడు.

''సరే తల్లీ నా దృష్టిలో మంచివాళ్ళలో చివరివాడు ఇతనే. ఆనందం. కెమిస్ట్రీ లెక్చరర్. పిల్లలకి ఎంతో శ్రద్ధగా, బాధ్యతగా పాఠాలు బోధిస్తాడు.

కోఎడ్యుకేషన్ కాలేజీ కావడంతో ఎంతోమంది ఆడపిల్లలు వున్నా ఎప్పుడూ ఎవరిపట్లా అనుచితంగా ప్రవర్తించిన దాఖలాలు లేవు.

వాళ్ళకి తండ్రిలా, అన్నలా తప్ప మరో దృష్టితో చూసి ఎరుగడు. అతని మాటల్లో, చూపుల్లో, ప్రవర్తనలో సభ్యతా, సంస్కారం ఉట్టిపడుతూ వుంటాయి. కాలేజీ బ్యూటీగా పేరుపడ్డ వాళ్లని కూడా దృష్టి మార్చి చూడనివాడు.''

వస్తున్న నవ్వుని ఆపుకుంటూ ఓ వైపు చూపించింది లక్ష్మీదేవి.

• • •

లాబ్‌లో కెమిస్ట్రీ ప్రాక్టికల్స్ జరుగుతున్నాయి. ఓ టేబుల్ దగ్గరున్న అమ్మాయి దగ్గరికి వచ్చి ''ఈ డ్రెస్‌లో నువ్వు చాలా బాగున్నావు కిరణ్...మెరుపుతీగలాగా'' అంటున్నాడు ఆనందం చిన్నగా. ఆ అమ్మాయి ముఖం కోపంతో కందిపోయింది. ఏమనలేక మింగేసేలా చూసిందతన్ని.

''ఎట్లా చేయాలో అర్థం కాకపోతే చెప్పు. ఇంకోసారి ఎక్స్‌ప్లెయిన్ చేస్తాను'' అన్నాడు గొంతు పెంచి ఎవరికీ అనుమానం రాకుండా. వంచిన తల ఎత్తలేదు ఆ అమ్మాయి.

''కోపంలో చాలా అందంగా వున్నావ్'' అంటూ ఇంకా ఏదో అనబోతుంటే -

''సార్! ప్రిన్సిపాల్ గారు పిలుస్తున్నారు'' అంటూ అటెండర్ రావడంతో అక్కడ్నుంచి కదిలాడు ఆనందం.

''ఓర్నీదుంపతెగా. నువ్వు కూడా మంచివాడవుకావా?'' అని ఆశ్చర్యపోయాడు నారదుడు.

''ఇదేంటి స్వామీ! ఎంతో మంచివాళ్ళు ఉత్తములు అనుకున్నవాళ్ళంతా ఇలా చెడ్డగా కనిపిస్తున్నారు?'' అయోమయంగా అడిగాడు నారదుడు.

''నారదా! ఏ మనిషి కూడా పరిపూర్ణుడు కాడు. ఒక్కడూ పూర్తి మంచివాడు కాడు, పూర్తి చెడ్డవాడు కాదు. ఓ కోణంలో ధైర్యవంతుడిగా కనిపించినవాడు మరో కోణంలో పిరికివాడుగా కనిపించవచ్చు. ఓ కోణంలో మంచివాడుగా కనిపించినవాడు మరో కోణంలో చెడ్డవాడనిపిస్తాడు.

మంచివాడా, చెడ్డవాడా అనేది ఆ వ్యక్తితో అవతలి వ్యక్తికిగల సంబంధం, స్నేహం, అవసరం ఇలా అనేక అంశాలమీద ఆధారపడి వుంటుంది. ఏ వ్యక్తీ కూడా తన ప్రవర్తనతో అందర్నీ తృప్తి పరచలేడు. కొందరు ఇంట్లోవాళ్ళని తృప్తి పరిస్తే ఇంకొందరు బయటవారిని తృప్తి పరుస్తారు. అంతే తేడా'' ఆగాడు విష్ణుమూర్తి.

శ్రద్ధగా వింటున్నాడు నారదుడు.

''నీకు చెడ్డగా కనిపించినవాళ్ళు కూడా ఇంకో కోణంలో వేరే వాళ్ళకి మంచివాళ్ళుగా కనిపిస్తారు'' చెప్పాడు విష్ణుమూర్తి చిద్విలాసంగా నవ్వుతూ.

''ఎంత మోసం? మంచితనం అనేది మనుషులకి ముసుగు మాత్రమేనన్నమాట'' అన్నాడు నారదుడు నీరసంగా.

''మంచి ముసుగు, చెడ్డ ముసుగు అని ఏమీ తేడా లేదు నారదా! ఎవరి అవసరానికి, పరిస్థితులకు తగ్గట్టు వారు ప్రవర్తిస్తున్నారు మనుషులు. సమయం వచ్చినప్పుడే అసలు మంచిచెడ్డలు బైటపడతాయి'' వివరించాడు విష్ణుమూర్తి.

''బాబోయ్! ఇంకోసారి భూలోకం ఛాయలకి కూడా పోను. అక్కడంతా ముసుగు మనుష్యులే'' అంటూ చెంపలేసుకుంటున్న నారదుడ్ని చూసి నవ్వాపుకోలేక పకపక నవ్వేశారు విష్ణుమూర్తి, లక్ష్మీదేవి.

• • •

''ఏంటమ్మా సాహిత్యా! అంత పెద్దగా నవ్వుతున్నావు?'' అంటూ అమ్మ కుదుపుతుంటే లేచి కూర్చున్నాను.

''అసుర సంధ్యవేళ పడుకోవద్దు అంటే వినవు'' అమ్మ విసుక్కుంటూ వెళ్లిపోయింది.

''అబ్బా... ఎంత మంచి కల?'' అనుకున్నాను.

మనుషుల స్వభావం, మంచిచెడ్డల మీద కథ వ్రాయాలని చాలాకాలంగా అనుకుంటున్నాను. ఈ రోజు ఎల్లాగైనా శ్రీకారం చుట్టాలని రకరకాలుగా ఆలోచించి అలసిపోయి నిద్రలోకి జారానేమో కల వచ్చింది. నా కలని ఆధారంగా తీసుకుని కథ వ్రాయడానికి నా మనసు సిద్ధమైపోతుంటే పెన్, పేపరు అందుకున్నాను.

★